# ఇది కథ కాదు

ఆవేశం అనర్థ హేతువు. అందులోనూ భార్యాభర్తల మధ్య ఆవేశకావేశాలు జీవితాలనే కల్లోలితం చేస్తాయి. తొందరపడి విడిపోయిన తర్వాత ఆలోచించి ప్రయోజనం లేదు. అందుకు ఒక జీవితాన్నే మూల్యంగా చెల్లించవలసి ఉంటుంది.

తూర్పున భానుడు ఉదయించేవేళ. లోకం మత్తుగా నొళ్ళు విరుచుకుంటున్న వేళ. సన్నని వెలుగు రేఖలు ఆవరించుకుంటున్నవేళ ....

నగరం నడిబొడ్డున ఓ భవనం. నగరంలో పేరుపొందిన నర్సింగ్ హోం గంభీరంగా నిలచివున్న ఆ భవనం పై అంతస్తులో స్పెషల్‌రూం 'విండో' దగ్గర నిలబడి బైటకి చూస్తున్నాడు ఓ వ్యక్తి.

పీక్కుపోయిన ముఖం. మాసిన గెడ్డం అతని రోగిష్టితనాన్ని చాటుతున్నాయి. అద్దాల తలుపుల నుండి బైటకి దూరంగా చూస్తున్నాడు అతను.

అతని రూంకి ఎదురుగా దూరంగా రోడ్డు కనిపిస్తున్నది. రోజంతా అటు, ఇటు హడావిడిగా తిరిగే జనసమూహముతోనూ, వాహనాల రాకపోకలతోనూ గందరగోళంగా వుండే ఆరోడ్డు ఆవేళ ఈ తెల్లవారుజాము వేళ ప్రశాంతముగా వుంది. అపుడపుడు వెళ్ళే ఆటో హారన్లు పాలవ్యాను చప్పుడు మాత్రమే ఆ నిశ్శబ్ద వేళ చోటు చేసుకుంటున్నాయి.

ప్రశాంతంగావుండే ఆ సమయం తెల తెలవారుతున్నవేళ అలా బైట ప్రపంచాన్ని చూడటం అతనికిఇష్టం. నీలి ఆకాశాన ఎర్రని సూర్యబింబ ము నెమ్మదిగా లోకాన్న ఆడుగు బెడుతున్న వేళ అతను మైమరపుగా చూస్తున్నాడు. తరువాత క్రమంగా రోడ్డుమీద హాస్పటల్‌లోనూ హడావిడి మొదలయ్యింది. రోజూ అలా చూడటం అతని దిన చర్యలో ఓ భాగం.

గుడ్‌మార్నింగ్ ... .... ....

తెల్లని పక్కమీద

పడుకుని పేపరు చూసుకుంటున్న అతను పైకి తలెత్తి చూసాడు

తెల్లని యూనిఫామ్‌తో స్వచ్ఛంగా నవ్వుతూ రూములోకి అడుగుపెడుతున్న సిస్టర్ కనిపించింది.

గుడ్‌మార్నింగ్ సిస్టర్.

సన్నగా మందహాసం చేస్తూ బదు



లిచ్చాడు అతను.

రాత్రి బాగా నిదుర పట్టిందా.

దగ్గరికి వచ్చి చేతిలోని ధర్మా మీటరు గట్టిగా విదిలిస్తూ అంది సిస్టరు

నిదురా .... బాపురే .... అది మనకు బద్ధశత్రువండీ. అది మన దరి దాపుల్లోకిరాదు.

# కల



అతని మాటలకి నవ్వుతూ నోటిలో ధర్మామీటరు పెట్టి చేయిపట్టుకుని నాడి పరిశీలించ సాగింది.

కొంత సేపయిన తరువాత అతని నోటినుండి ధర్మామీటర్ తీసి ఒక్కక్షణం చూసి తరువాత గట్టిగా విదిలిస్తూ అంది సిస్టర్ "నార్మల్!"

మంచానికిదగ్గరలో టేబుల్ మీద వున్న అతనికి సంబంధించిన షీట్ తీసుకుని అందులో రాసి. మళ్ళీ టేబుల్ మీద పెట్టేసి. హడావిడిగా బైటకు నడిచింది సిస్టర్.

ఆమె వెళ్ళినవైపు చూసి మౌనంగా నిట్టూర్చాడు అతను.

తరువాత అతని చూపులను మంచం పక్కన వున్న కిటికీ గుండా దూరంగా మరల్చాడు.

దూరంగా .... హాస్పిటల్ గేటులో నుండి స్కూటర్ మీద వస్తూ ప్రసాద్ కనబడ్డాడు.

ప్రసాద్ .... తనకోసం .... తన ఆరోగ్యం గురించి కనుక్కోవడానికి వచ్చే ఏకైక మిత్రుడు. పూర్తిగా దెబ్బతిన్న తన ఆరోగ్యం గురించి మందలించి బలవంతాన తనని హాస్పటల్‌లో చేర్పించాడు ప్రసాద్.

ప్రసాద్‌కి తనకీ వయసులో వ్యత్యాసం వుంది.

జీవితంలో పండిపోయిన తనకీ జీవితంలో చిగురు మొదలెట్టిన ప్రసాద్‌కి మధ్య మంచి స్నేహముంది.

హలో సార్ ఎలావున్నారు?

రూంలోకి వస్తూ ప్రశ్నిస్తున్న ప్రసాద్ కంఠం వినగానే చూపుల్ని

ప్రసాద్ వైపు తిప్పాడు అతను .... కృష్ణమూర్తి.

"ఏమోయ్ ప్రసాద్ ఆఫీసుకేనా.... ఏమిటి బయట ప్రపంచంలోని సంగతులు? రాజకీయాలు ఎలా వున్నాయి?"

హుషారుగా అడిగాడు కృష్ణమూర్తి

కృష్ణమూర్తి తన వయస్సుని తగ్గించుకుని తన కంటె చిన్నవాడైన ప్రసాద్‌తో చమత్కారంగా అన్ని విషయాల గురించి వాదిస్తాడు. ఎన్నో విషయాలు తెలియ పరుస్తాడు.

అందుకేనేమో ప్రసాద్‌కి కృష్ణమూర్తంటే గౌరవం, చనువు, అభిమానం వున్నాయి. కొంతసేపటికి కృష్ణమూర్తి ప్రసాద్ కబుర్లలో మునిగిపోయారు.

వాళ్ళ మాటల్లో ఎన్నో సంగతులు దొర్లిపోయాయి ....

అకస్మాత్తుగా అడిగాడు కృష్ణమూర్తి.

ప్రసాద్ మీ ఆవిడ పుట్టింటి నుండి వచ్చిందా?"

"రాలేదుసార్"

"అదేమిటి ఆవిడ వెళ్ళి చాల రోజులయింది కదా. ఎపుడు వస్తుందో తెలియదా?"

"తెలియదుసార్"

కొంతసేపయిన తరువాత నెమ్మదిగా అన్నాడు ప్రసాద్—

"కృష్ణమూర్తిగారూ. మీకు తెలియనిది ఏముంది? రూపకి నాకు కుదరటములేదు. అస్తమానూ అలిగి పుట్టింటికి వెళ్ళటం తనకి అలవాటు అయిపోయినది. తనకి నాకు సంసారం సాగించడం ఇక కుదరదు. విడాకులు పుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాను!"

ప్రసాద్ మాటలకి ఒక్కక్షణం వులిక్కి పడ్డాడు కృష్ణమూర్తి.

ఏవో స్మృతులు అతనిలో కదలాడుతున్నాయి. కొద్దిసేపు మౌనం తరువాత తన మామూలు ధోరణిలో అన్నాడు కృష్ణమూర్తి.

"ప్రసాద్ నీవు కథలురాస్తూ వుంటావు కదా, నేనొక కథ చెప్తాను రాస్తావా?"

"చెప్పండి సార్." కుతూహలంగా అన్నాడు ప్రసాద్.

దూరంగా చూస్తూ చెప్పటం మొదలెట్టాడు కృష్ణమూర్తి.

అతని పేరు గోపాల్. గోపాల్‌కి లా చదువుతుండగా వివాహం జరిగింది ఒక విధంగా చెప్పాలంటే గోపాల్‌కి ఆ వివాహం పెద్దలు బలవంతంగా చేసారు. పెళ్ళికూతురు తల్లితండ్రులకు ఒక్కతే కూతురు, బాగా ఆస్థిపరులు. అవన్నీ గోపాల్ తల్లికి మిగతా పెద్దవాళ్ళకు నచ్చింది. అయితే పెళ్ళికూతురి నల్లని మోటు శరీరం, ఒక్కతే పిల్ల అవ్వటం వలన ఆమెకి వున్న మంకుతనం పల్లెటూరిపిల్ల అవ్వడం మూలాన ఏమాత్రం లేని సంస్కారం యివన్నీ గోపాల్‌కి నచ్చలేదు.

కానీ .... తన తర్వాత వున్న పెళ్ళికాని చెల్లెళ్ళ భవిష్యత్ గురించి పెద్దవాళ్ళ బలవంతం మీద గోపాల్‌కి ఇష్టంలేని అమ్మాయితోనే వివాహం జరిగింది.

ఆ తర్వాత .... కొంతకాలానికి గోపాల్ ప్రాక్టీసు పెట్టాక అతని భార్య రమణి కాపురానికి వచ్చింది.

ఇద్దరూ పట్నంలో వేరు కాపురం పెట్టారు. రమణిది వింత మనస్తత్వం. గోపాల్ కోసం ఎవరయినా క్లయింట్స్ వచ్చి కేసు గురించి మాట్లాడుతున్నప్పుడు రమణి ఇంట్లో నుండి పెద్ద పెద్ద శబ్దాలతో గిన్నెలు పడేస్తూ పెద్దగా అరుస్తూ పనిమనిషిని తిడుతూ వుంటుంది. గోపాల్ లోపలకి వచ్చి విసుగ్గా ఏదైనా అంటే పేచీకి దిగుతుంది సహనం కోల్పోయిన గోపాల్ రమణిని పెద్దగా కేకలు వేసేవాడు. ఆ తర్వాత రమణి పెద్దగా ఏడుపు మొదలు పెడుతుంది. ఇంటికి వచ్చిన క్లయింట్స్ దగ్గర ఈ విషయంలో గోపాల్ చాల సిగ్గుపడేవాడు.

ఈ విధంగా సాగే అతని సంసారంలో వారికి ఓ కూతురు కూడ కలిగింది. రమణితో గోపాల్ సర్దుకుపోవటానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆ సమయంలో .... కూతురు ఉష చదువు విషయంలో గోపాల్‌కి ఒక సమస్య ఎదురయింది.

ఉషని మంచి వాతావరణంలోవుంచాలని కాన్వెంట్‌లో చదివించి చక్కగా తీర్చిదిద్దాలని గోపాల్ కోరిక. అయితే రమణి దానికి ఒప్పుకోలేదు. కూతురిని తన తల్లితండ్రుల దగ్గర వుంచాలని రమణి పట్టుపట్టింది. ఆ విషయంలో భార్యాభర్తలు ఘర్షణకు దిగారు. గోపాల్ ఉషని కాన్వెంట్‌లో చేర్చే ప్రయత్నంలో వుండగా అతనికి చెప్పకుండా గోపాల్ లేని సమయంలో కూతురిని తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది.

చెప్పకుండా వెళ్ళిపోయిన భార్యని తీసుకురావటానికి ప్రయత్నించలేదు గోపాల్. పుట్టింటిని వదిలి రావటానికి ప్రయత్నించలేదు రమణి. ఇద్దరూ తమ సంసారం నిలుపుకోటానికి ప్రయత్నించలేదు. తొందరపాటుతో ఆవేశం వారిని ఆలోచించకుండా చేసింది. ఫలితం – ఇద్దరూ విడిపోయారు.

రెండుచేతులూ కలిస్తేనే చప్పుడు వచ్చేది. సంసారం ఆనందంగా సాగి



## నాగురించి నాలుగుమాటలు

నా అసలు పేరు శశికళ. కళ అనే పేరుతో పత్రికలకి కథలు పంపిస్తూ వుంటాను. మా వారు జయరాంరెడ్డి. ఇంజనీరుగా ప్రస్తుతం హైదరాబాదులో వుంటున్నారు. మా కిద్దరు పాపలు. ప్రశాంతి, ప్రతిమ.

ఆవేదన కలగాలి ఆవేశంరావాలి. ఆలోచన కలగాలి అక్షరాల రూపాన కాగితంపై రాయాలి. అని నా అభిప్రాయం. నా రచనలు కొంతమందినైనా కదిలించ గలిగితే అంతకంటే నా కేమికావాలి.

పోవాలంటే భార్యాభర్తలుఇద్దరూ సమంగా బాధ్యత పంచుకోవాలి. సంసారం నాశనం కావటానికి భార్యాభర్తల్లో ఏ ఒక్కరో కారణం అనుకుంటారు. కాని .... ఇద్దరూ భాగం పంచుకుంటున్నామని అనుకోరు.

పంతాలకుపోయి గోపాల్ రమణి విడి విడిగా బ్రతకటం మొదలెట్టారు. అలా కొన్ని సంవత్సరాలు జరిగిపోయాయి .... ....

అనుకోకుండా గోపాల్ జీవితం మలుపు తిరిగింది. క్లైయింట్‌గా పరిచయం అయిన రాణి గోపాల్ జీవితంలో స్థానం ఏర్పరచుకుంది.

రాణి........చూడగానే ఆకట్టుకునే అందం ఆమెది. కాని....ఆమె ప్రవర్తనమాత్రం అందమయినది కాదు. అయితే....రాణి అందం, ఆకర్షణ, అమాయకంగావుండే ఆమె మాటకారితనం గోపాల్‌ని లోబరుచుకున్నాయి. రాణి విషయంలో దూరంగా వుండమని గోపాల్ స్నేహితులు హెచ్చరించారు కాని గోపాల్ వారిమాట పట్టించుకోకుండా రాణి మెడలో తాళి కట్టాడు. కాపురం పెట్టాడు.

తమ మాట లెక్కచేయకపోవటంతో విసుగెత్తిన పెద్దలు గోపాల్ విషయంలో పట్టించుకోవటం మానేసారు.

విషయం తెలిసిన రమణి భర్త ప్రవర్తనని నిందించిందే కాని పంతాన్ని వదిలి భర్తని చేరాలని అనుకోలేదు. ప్రయత్నమే చేయలేదు. భర్త తనని మోసం చేసాడనే అనుకుంది. కాని, తనని తానే మోసం చేసుకుంటుందని అనుకోలేదు. ఆలోచించే సంస్కారం ఆమెకి లేదు. అలా కొన్నాళ్ళు గడిచాయి.

గోపాల్ ప్రాక్టీసు మానేసి బిజినెస్ మొదలెట్టాడు.

రాణి అడుగుపెట్టిన వేళావిశేషమో గోపాల్ తెలివితేటలవల్లనోకానీ బిజినెస్‌లో పైకి వచ్చాడు. ఎంతో గడించాడు ఆస్తులు ఏర్పరచుకొన్నాడు. లేనివాళ్ళకి ఎంతోమందికి ధనసహాయం చేసేవాడు తనకంటూ ఏమీ వుంచుకోకుండా విచ్చలవిడిగా ఖర్చు చేసేవాడు.

రాణీవల్ల తనకి కలిగిన తన ముగ్గురుపిల్లలంటే గోపాల్‌కి ఎంతో ప్రాణం వాళ్ళుకోరిందే తడవుగా అన్నీ అమర్చేవాడు. కూతురికి నగలు అలంకరించి ఆనందించేవాడు.

అతనికి ఎపుడూ మొదటి భార్య కూతురు గుర్తు రాలేదు. ఆ కూతురుని పూర్తిగా మరచిపోయాడు.

ముత్యాల్లాంటి తన పిల్లలని రత్నంలాంటి భార్య రాణిని సిరిసంపదలతో తూగుతున్న తన సంసారాన్ని చూసుకుని గోపాల్ మురిసిపోయాడు.

ఒకరోజు గోపాల్‌కూతురు ఉష పెళ్ళికి రమ్మని అతని అత్తమామల దగ్గరనుండి కబురు వచ్చింది.

అయితే గోపాల్‌ని కూతురన్న మమకారంకూడా పెళ్ళికి వెళ్ళనీయలేకపోయింది. తర్వాత ఎవరో బంధువుల శుభకార్యాలలో కూతురు అల్లుడు ఎదురయి పలకరించినా అతను ఏదో తెలియని వెలితితో కూతురుని పలకరించేవాడుకాదు. కూతురుకు అన్యాయం చేసేనేమో అనే బాధ అతని గుండె లోతుల్లో ఎక్కడో దాగివుండేది. కాని ...కూతురుని దూరంగానే వుంచేవాడు.

అయితే రోజులు ఎపుడూ ఒకేలా వుండవు. మనిషి సుఖంగా వున్నపుడు లేనంత గొప్పవాడు లేదనుకుంటాడు. ఆ క్షణంలో అతనికి ఏమీ గుర్తురాదు. అదే మనిషి దుఃఖంకలిగినపుడు తీవ్రంగా గాయపడతాడు. కృంగిపోతాడు.

రేయిపగలు ఒకదానివెంట వొకటి వున్నట్లే సుఖం. దు:ఖం కూడ మనిషి జీవితంలో పాలు పంచుకుంటాయి. విధి మనిషి జీవితంతో ఆడుకుంటుంది

అందంగా సాగిపోతున్న గోపాల్ సంసారం కూలిపోయింది. రాణి గురించి ఎంతమంది చెప్పినా వినకుండా గోపాల్ నమ్మాడు. ఆరాధించాడు. సంపాదించిన ఆస్తినంతా ఆమె పేర వ్రాసాడు.

ఒక దురదృష్టకరమైన క్షణంలో తన ఫ్యామిలీ డాక్టరుతో రాణి సంబంధాన్ని కళ్ళారా చూశాడు. అపుడు అతనిలో విరక్తి పుట్టింది.

బ్రతుకుమీద.... సంసారంమీద .... ఏదో తెలియని కసి రేగింది. తనెంతో ఆరాధించిన రాణి తనని మోసం చేయటం తట్టుకోలేకపోయాడు. కష్టపడి సంపాదించిన ఆస్తిని, కన్న పిల్లలను అన్నీ వొదులుకుని వొంటరిగా ఏకాకిగా. అందరికీ దూరంగా వెళ్లిపోయాడు.

ప్రశాంతతకోసం ఎన్నో చోట్లు తిరిగాడు. గోపాల్ ఇపుడు ఏ ఆస్తీలేని నిరుపేద అయ్యాడు. ఆదరించి అన్నం పెట్టే చెల్లెళ్లు వున్నారు కాని....గోపాల్‌కి ఆత్మాభిమానం ఎక్కువ. జీవితంలో అన్నీ పోగొట్టుకుని నిరుపేదలా చెల్లెళ్ళముందు నిలబడలేదు" చెబుతున్న కృష్ణమూర్తి కొంచెంసేపు ఆగాడు.

ప్రసాద్‌లేచి వెళ్ళి కూజాలో నీళ్ళు గ్లాసులో వొంపి ఆయనకిచ్చాడు

కొంతసేపటికి నెమ్మదిగా అన్నాడు కృష్ణమూర్తి.

"ప్రసాద్ గోపాల్‌కథనీవు రాస్తావా? అతనికథకు ముగింపు ఎలా వ్రాస్తావు?

"తప్పకుండా రాస్తాను సార్! రేపు తీసుకువస్తాను. ముగింపు ఏమిటో రేపు చూస్తారుగా అంతవరకు సస్పెన్సు

ప్రసాద్ వెళ్ళటానికి లేచాడు రేపు వస్తానంటూ"

"ప్రసాద్ నన్ను మరచిపోవుకదూ నాగురించి నీకు అవసరంకదూ"

ప్రసాద్ కళ్లలోకి చూస్తూ బేలగా అన్నాడు.

ఎప్పుడూ హుషారుగానే వుండేగాని ఆయనలో బేలతనం చూడని కృష్ణమూర్తిని చూసి ప్రసాద్ ఒక్క క్షణం తల్లడిల్లాడు. చప్పున అన్నాడు.

"అదేంటి సార్" మీగురించి నాకు అవసరం ఏముంది? మిమ్మల్నినేనెందుకు మరచిపోతాను. మీరు ఆరోగ్యంగా యింటికి వస్తారు. మనిద్దరంఎన్నో విషయాలగురించి వాదించుకుంటాము. జోకులు వేసుకుంటాము".

కృష్ణమూర్తి చేతిలో తనచేయివేసి ఆప్యాయంగా నొక్కి వెళ్తాను అన్నట్లుగా తలూపాడు తలుపు దగ్గరగావేసి, వెళ్ళబోతూ వెనక్కితిరిగి చూశాడు ప్రసాద్.

అతన్ని చూడటం చివరసారన్నట్లు తనవితీరా చూస్తున్నట్లు. అతన్ని చూడటం యికకుదరదన్నట్లు కన్నార్పకుండా ప్రసాద్‌నే చూస్తున్నాడు కృష్ణమూర్తి.

అతని కళ్లలో పన్నుగా నీటితెరలు. అప్రయత్నంగా చిన్నగా కృష్ణమూర్తి

వైపు చేయిచూపి తలుపు వేసి వెళ్లిపోయాడు ప్రసాద్.

మర్నాడు ఆఫీసు నుండి త్వరగా ఆస్పటల్‌కి చేరాడు ప్రసాద్. గబగబా మెట్లెక్కి- కృష్ణమూర్తి రూముకు చేరుకున్నాడు.

లోనికి అడుగుపెడుతూనే పులిక్కి-పడ్డట్లు అయ్యాడు. లోపల........

సెలైన్ బాటిల్ తగిలించి, కృష్ణమూర్తి చేతిని కదలకుండా పట్టుకున్న నర్స్, అరిచేతి నరానికి సూది గుచ్చటానికి ప్రయత్నిస్తున్న డాక్టరు కనిపించారు. బాధగా పెద్దగా అంటున్నాడు కృష్ణమూర్తి.

"వొద్దు డాక్టర్ నాకు ఈ బాటిల్ పెట్టవద్దు. నాకు ఏమిటో బాధగావుంది.

అలా అంటూనే కృష్ణమూర్తి ప్రసాద్‌ని చూసాడు. ప్రసాద్‌ని చూడగానే అన్నాడు "ప్రసాద్....ప్లీజ్....బాటిల్

"ప్లీజ్ డాక్టర్....

ప్రసాద్‌కి ఏదో చెప్పబోయి ఆగాడు డాక్టరు. నర్స్ వైపు చూసి బాటిల్ పెట్టవద్దన్నట్లు సైగ చేసి, సూదిని గుచ్చటం ఆపాడు.

అప్పుడు....రిలీఫ్‌గా ఫీలయ్యాడు కృష్ణమూర్తి.

ప్రసాద్‌కి తన పక్కనే మంచం మీద బోర్లపెట్టి వున్న పుస్తకం తీసి అందించాడు కృష్ణమూర్తి.

తర్వాత....నెమ్మదిగా వెనక్కి-దిండు మీదకి వాలి కళ్ళు మూసుకున్నాడు. అప్పటి దాకా బాధగా వున్న అతని ముఖంలో ప్రశాంతత చోటు చేసుకుంది.

"బాధ తగ్గినట్లు వుంది" అనుకున్నాడు ప్రసాద్.

అయితే డాక్టరుకు అనుమానం వచ్చి, కంగారుగా కృష్ణమూర్తి చేయి అందుకుని నాడిని పరీక్షించసాగాడు.

తరువాత చేయి వదిలేస్తూ ప్రసాద్ వైపు చూశాడు.

అపుడు ప్రసాద్‌కి డాక్టరు చూపులో ఏదో అర్థమయింది.

నమ్మలేనట్లు, బాధగా కృష్ణమూర్తి ముఖంలోకి చూసాడు. ప్రసాద్ గుండెల్లోంచి దుఃఖం తన్నుకు వచ్చి కళ్ళలో నీరుగా నిలిచింది. డాక్టరు తలవంచుకుని బైటకి వెళ్ళిపోయాడు.



### స్వనిర్ణయం

అదేమిటి-డాక్టర్‌ను పిలుచుకు రమ్మంటే లాయర్‌ని పిలిపించావ్ అడిగాడు అపస్మారక స్థితిలో ఉన్న అప్పారావు.

ఇంక డాక్టర్‌తో లాభంలేదని నేనే లాయర్‌ను పిలుచు వచ్చాను చెప్పింది భార్య.

-జి. శివరామప్రసాద్
(గుంటూరు)

నర్స్ నెమ్మదిగా కృష్ణమూర్తి ముఖాన్ని తెల్లని దుప్పటితో కప్పేసింది బాధగా మౌనంగా తలవంచుకు దుఃఖిస్తున్న ప్రసాద్‌కి అపుడు కనబడింది. కృష్ణమూర్తి తనచేతిలో పెట్టిన పుస్తకం

చేతిలోని పుస్తకం వైపే చూసాడు. మధ్యలో పేపరు గుర్తుపెట్టినట్లుగా వుంది.

ఆదుర్దాగా తెరచి చూసాడు ప్రసాద్.

అది ప్రముఖ రచయిత వ్రాసిన నవల. అందులోని ఆ పేజీలో....

"అర్ధరాత్రి ఎవరో పిలిస్తే,
తలుపు తెరచి చూసాను.
ఎదురుగా దీనంగా, బిచ్చగత్తెలా
మృత్యువు.
కాదనలేక వెంట వెళ్తున్నాను"

చదువుతున్న ప్రసాద్ కళ్ళకి నీటి తెర అడ్డు వచ్చింది. అందులోని ఒక పేపరు మీద కృష్ణమూర్తి దస్తూరి కనబడింది

ఆదుర్దాగా అది చదవసాగాడు.

ప్రసాద్!

ఏనాటి ఋణమో, బంధమో నాకు నీవు దగ్గరయ్యావు. అందుకేనేమో నీకు నా కథ చెప్పగలిగాను. నాబాధను పంచుకున్నావు. ఆశ్చర్య పోతున్నావు కదూ....నమ్మలేవు కదూ....నీకు నేను చెప్పినది కథకాదు జీవితం.

గోపాల కృష్ణమూర్తి అనబడే ఈ దురదృష్టవంతుని కథ అనబడే జీవితం ప్రసాద్....మనిషికి ఆవేశం తొందరపాటు వుండకూడదని....అందువల్ల భార్యాబిడ్డలను దూరం చేసుకుని, జీవితం నాశనము చేసుకోకూడదని నా జీవితం నిదర్శనగా వుండిపోయింది.

అందరి దృష్టిలో నేనొక పిరికివాడిని భార్యని వదిలేసిన చెడ్డవాడిని....మోసగాడిని కానీ....నా గురించి దగాపడ్డ నా జీవితం గురించి ఎవరికి తెలుసు.

భార్యగా రమణి.... ప్రేమించిన రాణి నా జీవితంతో ఆడుకున్నారు.

అది ఎవరికి తెలుసు!

ప్రసాద్! జీవితంలో నేను సాధించింది ఏమీలేదు. అన్నీ పోగొట్టుకుని నాకోసం ఈ చివరి క్షణంలో ఎవరూ లేకుండా చేసుకున్నాను.

నా జీవితం ఒక కథలా అందరి హృదయాలలో నిలవాలి. అంతేకాదు 'నా జీవితంలా ఎవరూ తొందర పడకూడదు.

అందుకే నీవు పట్టుదల మాని, భార్యను తెచ్చుకో. ఆవేశం మానుకో. జీవితాన్ని నందనవనంగా చేసుకో. నీ భార్యని నీదానిగా చేసుకోవటానికి ప్రయత్నించు.'

నేను లేక పోయినా నా కథని, నన్ను మరచిపోవద్దు.

నా జీవితంలా మరెవ్వరి జీవితం వుండకూడదని కోరుతూ నీ నుండి సెలవు తీసుకుంటున్న.

నీ
కృష్ణమూర్తి

పూర్తిగా చదివిన ప్రసాద్ ఒక్క-క్షణం నమ్మలేనట్లుగా చూశాడు.

ఎప్పుడూ జోక్స్‌వేసి నవ్వించే కృష్ణమూర్తి జీవితంలో యింతటి దుఃఖం వుందా? ఎంతో ప్రశాంతంగా వుండే కృష్ణమూర్తి ముఖం వెనకాల యింతటి పెను తుఫాను దాక్కొని వుందా.

కళ్ళలో నీటితో, హృదయంలో బాధతో, ఒక మంచి మనిషిని పోగొట్టుకున్న వ్యధతో.

'మరచిపోకు నేస్తం' అని అంటున్న కృష్ణమూర్తి రాసిన వాక్యాలనే పదే పదే చదవసాగాడు ప్రసాద్.